


# ఎల్లో సింగం
## YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 258 | పేజీలు 11 | వెల 4/- | బుధవారం 10 సెప్టెంబర్ 2025


# దేశ ఆర్థిక రేసులో దుసుకెళ్తున్న ఏపీ



*ఏపీ తొలి త్రైమాసికంలో 10.50% వృద్ధితో జాతీయ సగటును అధిగమించింది. రూ.3.57 లక్షల కోట్లకు జీవీఏ చేరగా, పరిశ్రమల రంగం 11.91%, సేవల రంగం 10.70%, వ్యవసాయ రంగం 9.60% వృద్ధితో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా సాగుతోంది. గతేదాది 9.58% వృద్ధితో పోలిస్తే ఈసారి మరింత మెరుగైన ప్రదర్శనతో రాష్ట్ర ఆర్థిక బలాన్ని నిరూపించింది. సుస్థిర అభివృద్ధికి త్రైమాసిక విశ్లేషణలే దిక్సూచి కావాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.*

- రెండు అంకెల వృద్ధితో జాతీయ స్థాయిని దాటిన ఏపీ
- వృద్ధిలో వేగం.. అభివృద్ధిలో ముందంజ
- జీఎస్డీపీలో జెట్ స్పీడ్ వృద్ధి!
- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు
- తొలి త్రైమాసికంలో 10.5% వృద్ధి
- ఆర్థిక రంగంలో రెండు అంకెల విజయ గాథ
- చంద్రబాబు నాయకత్వంలో వృద్ధికి బలమైన బాట
- జీవీఏ రూ.3.57 లక్షల కోట్లు.. వృద్ధిలో ఘనత
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

### ఒక్క వేదికపై తొలిసారి మూడు పార్టీలు..

# నేడు 'సూపర్ సిక్స్' సునామీ!



- మూడు పార్టీల మాట.. ఒకే లక్ష్యం!
- ఎన్డీఏ ఐక్యతకు అనంతపురం వేదిక!
- హాజరు కానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ నేత మాధవ్
- ప్రజలకు సంకల్పాన్ని ప్రకటించే ఎన్డీఏ బహిరంగ సభ
- కలిసొచ్చాం, కలిసే నడుస్తాం.. మూడుపార్టీల మేలైన సందేశం
- అభివృద్ధి వేదికగా అనంతపురం.. ఎన్డీఏ తొలి సంయుక్త సభ
- ఇది సభ కాదు... సమిష్టి విజయానికి శంఖునాదం!
- 3.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం
- సభకు వచ్చే కార్యకర్తలు, ప్రజల కోసం భారీస్థాయిలో ఏర్పాట్లు

*"పాలనలో పరాకాష్ట, పథకాలలో ప్రగతి, ప్రజల్లో విశ్వాసం – టీమ్ ఎన్డీఏ తొలి ఉమ్మడి బహిరంగ సభ అనంతపురంలో ఓ చారిత్రక ఘట్టానికి తెరలేపుతోంది. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ మాధవ్ వంటి అగ్రనేతలు ఒకే వేదికపై సంయుక్తంగా హాజరవుతూ రాష్ట్రాభివృద్ధి దిశగా ఎన్డీఏ ఐక్యతకు మద్దతు పలుకుతున్నారు. 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్' పేరిట నిర్వహించే ఈ సభలో, మూడుపార్టీల పాలనా విజయాలు, సంక్షేమ పథకాల అమలు, అమరావతి నుండి పోలవరంవరకు మౌలిక ప్రాజెక్టుల పురోగతిపై స్పష్టమైన దిశానిర్దేశం వినిపించనుంది. 3.5 లక్షల మందికి పైగా ప్రజల సమాకూర్పుతో అనంతపురం రాజకీయ చరిత్రలో అరుదైన సందర్భంగా నిలవబోతోంది."*

# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అభినందనలు**





భారత ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 152 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 767 ఓట్లలో రాధాకృష్ణన్‌కు 452, విపక్ష అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. బీఆర్ఎస్, బీజేడీ, అకాలీదళ్ ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన మూడో వ్యక్తిగా రాధాకృష్ణన్ చరిత్ర సృష్టించారు. ఆయన విజయం పట్ల సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల మధ్యే విజయ రహస్యం ఏమిటి?

- కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ తో మంత్రి లోకేష్ ఆసక్తికర భేటీ
- 15 నెలల అభివృద్ధి, సంక్షేమంపై వివరించిన లోకేష్
- 2009 నుంచి 2024 వరకు భారీ మెజారిటీతో గెలుపుల పరంపర
- కోవిడ్ సమయంలో భారీ సేవా కార్యక్రమాల నిర్వహణ





### ఒక్క వేదికపై తొలిసారి మూడు పార్టీలు..

# నేడు 'సూపర్ సిక్స్' సునామీ!

- మూడు పార్టీల మాట.. ఒకే లక్ష్యం!
- ఎన్డీఏ ఐక్యతకు అనంతపురం వేదిక!
- హాజరు కానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ నేత మాధవ్
- ప్రజలకు సంకల్పాన్ని ప్రకటించే ఎన్డీఏ బహిరంగ సభ
- కలిసొచ్చాం, కలిసే నడుస్తాం.. మూడుపార్టీల మేలైన సందేశం
- అభివృద్ధి వేదికగా అనంతపురం.. ఎన్డీఏ తొలి సంయుక్త సభ
- ఇది సభ కాదు... సమిష్టి విజయానికి శంఖనాదం!
- 3.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం
- సభకు వచ్చే కార్యకర్తలు, ప్రజల కోసం భారీస్థాయిలో ఏర్పాట్లు



**అనంతపురం, సెప్టెంబరు 9(ఎల్లో సింగం):**
15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో తొలిసారి రాష్ట్రంలోని మూడు ఎన్డీఏ పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాయి. అనంతపురంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ పేరిట నిర్వహిస్తున్న ఈ భారీ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అధికారంలోకి వచ్చాక తొలిసారి టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా రాజకీయ సభను నిర్వహిస్తున్నాయి. ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర బీజేపీ అగ్ర నేతలు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు హాజరు కానున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3.5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి కంచుకోటగా నిలిచిన అనంతపురం జిల్లా ఈ సభకు వేదికైంది. రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలు నిర్వహించే తొలి రాజకీయ సభ కావటంతో దీన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంలోనే అత్యంత కీలకమైన నిర్ణయాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమం అందించటంపై ఈ సభలో ప్రధానంగా మూడు పార్టీల నేతలు ప్రస్తావించనున్నారు. ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరింది. అలాగే రాష్ట్రంలో అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్ పోర్టు ప్రాజెక్టులు సహా వేర్వేరు అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్టులు పట్టాలెక్కి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోనున్న అంశాలను ఈ వేదిక ద్వారా కూటమి పార్టీల అగ్రనాయకత్వం ప్రజలకు వివరించనుంది.

**సూపర్ సిక్స్ పథకాల చిహ్నంతో వేదిక**

కూటమి సర్కారు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన లోగోతో రూపొందించిన భారీ ఎల్ ఈడీ స్క్రీన్ తో వేదికను తీర్చిదిద్దారు. 100 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహిస్తున్న 70 ఎకరాల ప్రాంగణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరిట జెండాలను, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. ఇక వేదిక ప్రాంగణానికి దారితీసే మార్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరుల ఫ్లెక్సీలను పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అనంతపురంలోని ప్రధాన కూడళ్లతో పాటు దారి పొడవునా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన జెండాలు, తోరణాలతో సభకు వచ్చేవారిని ఆహ్వానించేలా స్వాగత ఏర్పాట్లు చేశారు. మూడు పార్టీల తరపున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అనంతపురంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే భారీస్థాయిలో జనం తరలిరానున్న నేపథ్యంలో తాగునీరు, భోజనాలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడే ఆహారం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

**ఎన్డీఏ పార్టీల ఐక్యతా నినాదం**

ఎన్నికలకు ముందు నుంచి కలసికట్టుగా ఉన్న మూడు పార్టీలు.. అధికారంలోకి వచ్చాక కూడా ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా ఐక్యంగానే ముందుకు వెళ్తున్నాయి. 15 నెలల పాలనా కాలంలో సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్-మంత్రి లోకేష్-బీజేపీ అగ్ర నేతలు అత్యంత సమన్వయంతో పని చేస్తున్నారు. అవసరమైన సమయాల్లో కేంద్రంతో, ప్రధాని మోదీతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేయిస్తున్నారు. కలిసి వచ్చాం, కలిసి గెలిచాం, కలిసి పనిచేస్తున్నాం.. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం నినాదాన్ని మరింత బలంగా ఈ వేదిక ద్వారా పంపాలని కూటమి భావిస్తోంది.

# ప్రజల మధ్య విజయ రహస్యం ఏమిటి?

- కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ తో మంత్రి లోకేష్ ఆసక్తికర భేటీ
- 15 నెలల అభివృద్ధి, సంక్షేమంపై వివరించిన లోకేష్
- 2009 నుంచి 2024 వరకు భారీ మెజారిటీతో గెలుపుల పరంపర
- కోవిడ్ సమయంలో భారీ సేవా కార్యక్రమాల నిర్వహణ



న్యూఢిల్లీ: కేంద్ర జలశక్తి మంత్రి సీ ఆర్ పాటిల్ ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పోటీచేసిన తొలి ఎన్నిక నుంచి గత 4విడతలుగా అంతకంతకు మెజారిటీ పెంచుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేష్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఆంధ్రప్రదేశ్లో గత 15నెలలుగా కూటమి పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లోకేష్.. కేంద్రమంత్రికి వివరించారు. గుజరాత్ లోని నవసారి లోక్ సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా 4సార్లు సీ ఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్ సభ ఎన్నికల్లో నవసారి నుంచి పోటీ చేసిన సీ ఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024 ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు.

పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతోపాటు నవసారీని దేశంలోనే మొదటి "స్మోక్లెస్ జిల్లా"గా తీర్చిదిద్దారు. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. వస్త్ర-వజ్ర పరిశ్రమలకు విధానాలు, మౌలిక వసతులు, సూరత్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. నవసారీ పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ COVID సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా BJP కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించారు.

# ఢిల్లీలో కాళ్లు పట్టి... ఏపీలో వీధి నాటకాలు!

***వైసీపీ డ్రామాలపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫైర్***



**సర్వేపల్లి, సెప్టెంబర్ 9(ఎల్లో సింగం):**
ఎరువుల కొరత పేరుతో వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని టీడీపీ పొలిట్బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉన్నప్పటికీ, సీఎం చంద్రబాబు చొరవతో కేంద్రంతో మాట్లాడి ఏపీకి 50 వేల టన్నుల యూరియా కేటాయించారన్నారు. రైతులకెలా సౌకర్యంగా ఉంటుందో అలా ముందుగానే ఏర్పాట్లు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై అర్థంలేని విమర్శలు చేస్తోందని ధ్వజమెత్తారు.

ఢిల్లీలో బీజేపీ నేతల కాళ్లు పట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు కోరిన వైసీపీ నేతలు, ఇప్పుడు ఏపీలో నిరసనల పేరుతో డ్రామాలు చేస్తున్నారు అంటూ ఎద్దేవా చేశారు. గతంలో వ్యవసాయ శాఖను పూర్తిగా నాశనం చేసినవాళ్లు, ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం వింతగా ఉందన్నారు.

వైసీపీ హయాంలో ధాన్యం కొనుగోలుకు నగదు చెల్లింపులు ఆలస్యం, అధిక బరువుతో ధాన్యం వసూలు వంటి వివాదాలు జరిగాయని గుర్తుచేశారు. ఆర్డీఓ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయడం కన్నా, ఢిల్లీలో చేసిన బేరాల సంగతులు ప్రజలకు చెబితే మంచిదని సూచించారు. ప్రజలు ఈ డబుల్ యాక్టింగ్ను గమనిస్తున్నారని,ఇకనైనా డ్రామాలు మానుకోవాలని సోమిరెడ్డి హితవు పలికారు.

# దేశ ఆర్థిక రేసులో దూసుకెళ్తున్న ఏపీ



- రెండు అంకెల వృద్ధితో జాతీయ స్థాయిని దాటిన ఏపీ
- వృద్ధిలో వేగం.. అభివృద్ధిలో ముందంజ
- జీఎస్డీపీలో జెట్ స్పీడ్ వృద్ధి!
- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు
- తొలి త్రైమాసికంలో 10.5% వృద్ధి
- ఆర్థిక రంగంలో రెండు అంకెల విజయ గాధ
- చంద్రబాబు నాయకత్వంలో వృద్ధికి బలమైన బాట
- జీవీఏ రూ.3.57 లక్షల కోట్లు.. వృద్ధిలో ఘనత
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**అమరావతి, సెప్టెంబర్ 9(ఎల్లో సింగం):** సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం :**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హెూటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి:**

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**వ్యవసాయం, అనుబంధ రంగాలు :**

తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.

**పరిశ్రమల రంగం :**

మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది.

**సేవా రంగం :**

హెూటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

## టి.బి నిర్ధారణకు ముందస్తు పరీక్షలు తీసుకోవాలి: డాక్టర్లు హెచ్చరిక



**కలికిరి, సెప్టెంబర్ 9(ఎల్లో సింగం):** టి.బి (క్షయ) వ్యాధి ప్రభావాన్ని నివారించేందుకు ముందు జాగ్రత్తగా టెస్ట్ చేయించుకోవాలని కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన శిబిరంలో వైద్యులు సూచించారు. ప్రస్తుతం టి.బి బాధితుల సన్నిహితులు, షుగర్, పొగత్రాగేవారు, మద్యం సేవించేవారు, డయాలసిస్, క్యాన్సర్, బరువు తక్కువవారు మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తప్పనిసరిగా సై.టీబి పరీక్ష చేయించుకోవాలన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ కావ్య గంధ, డిహెచ్ఇఓ మహమ్మద్ రఫీ, పర్యవేక్షకుడు నాగిరెడ్డి మాట్లాడుతూ - "సై.టీబి పరీక్ష ద్వారా టి.బి సంక్రమణకు అవకాశం ఉందా లేదా అనేది ముందే తెలుసుకోవచ్చు. 0.1 ఎంఎల్ మందును చర్మంలో ఇంజెక్షన్ ఇచ్చి 48%-%72 గంటలలో ఫలితం తెలుసుకోగలుగుతారు. పాజిటివ్ వస్తే టి.బి రాకుండా 3 నెలల ముందస్తు మందులు ఉచితంగా అందిస్తాం" అని పేర్కొన్నారు.

ఈ రోజు 80 మందికి పరీక్షలు నిర్వహించగా, టెస్టింగ్ పూర్తిగా ఉచితమేనని వారు స్పష్టం చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టెస్ట్ చేయించుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ సుధాకర్, ఎం.ఎల్.హెచ్.పీలు సాహీన, కృష్ణకుమారి, నాగరాణి, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధ చట్టం, పౌష్టికహారంపై తల్లులకు అవగాహన


**- డాక్టర్ జులేక బేగం**



**వాయల్పాడు, సెప్టెంబర్ 9(ఎల్లో సింగం):** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం,పౌష్టికాహారం పై తల్లులకు చింతపర్తి పి. హెచ్. సి. ప్రధాన వైద్యులు డాక్టర్ జులేక బేగం మరియు డాక్టర్ సాయిశ్రీ ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. మండలం లోని చింతపర్తి పి. హెచ్. సి. లో పి. ఎమ్. ఎస్. ఎమ్. ఏ. కార్యక్రమం లో భాగంగా హాజరైన గర్భవతులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జులేక మాట్లాడుచు గర్భం లో ఉన్న పిండం యొక్క లింగం ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్టరీత్య నేరం ఇందుకు సహకరించిన గర్భవతికి, వైద్యులకు లేక ఇతర కుటుంబ సభ్యులకు, ప్రోత్సహించిన వారికి చట్టరీత్య జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా అమలు చేస్తారణి అన్నారు. గర్భం తో ఉన్నపుడు స్కానింగ్ అనేది కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి మాత్రమేణని అన్నారు. గర్భం నిలిచినప్పటి నుండి గర్భిణీ స్త్రీ ఐరెన్ ఎక్కువ గల ఆహారం తీసుకూవాలని అన్నారు. ఫలితంగా కాన్పు సులభంగా కావడం జరుగుతుంది, తల్లిలో పాలు బాగుంటాయి. బరువు తక్కువ శిశువు జన్మించరు అన్నారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఓ అరుణ, పర్యవేక్షకులు భానుబి, ఎమ్. ఎల్. హెచ్. పి లు, ఏ. ఎన్. ఎమ్‌లు,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాలి

**- ఆధ్యాత్మికవేత్త గౌరీ శంకర్ గురూజీ**



**గుంటూరు, సెప్టెంబర్ 9(ఎల్లో సింగం):** ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంచి, తద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ మహా విద్య ఉపాసకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ పి.వి.గౌరీ శంకర్ గురూజీ పిలుపిచ్చారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన గురు పూజా మహెూత్సవాలను పురస్కరించుకుని గురూజీ గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులను శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. నిమ్మరాజు గడచిన 45 ఏళ్లుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని అటు సమాజ శ్రేయస్సుకు, ఇటు యూనియన్ నేతగా సహచర జర్నలిస్టు మిత్రుల సంక్షేమానికి తనవంతుగా పాటుపడుతున్నారని ప్రశంసించారు. అదే బాటలో అందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. నిమ్మరాజు స్పందిస్తూ.. గౌరీ శంకర్ గురూజీ కుటుంబంతో తనకు నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యం వుందని సంతోషం వ్యక్తపరిచారు. రెండు దశాబ్దాల పాటు ఆయన ఆంధ్రభూమి దినపత్రికలో కల్చరల్ రిపోర్టర్‌గా చక్కగా పనిచేశారని గుర్తుచేస్తూ, విద్యార్థి దశ నుంచే ఆయనలో ఆధ్యాత్మిక చింతన మెండుగా వుండేదని తెలిపారు.

# అన్నదాతను మోసగించిన వైసీపీ ప్రభుత్వం

- వైసీపీ హయాంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు
- గత ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు
- పంటల భీమా పేరుతో రైతులను జగన్ మోసం చేశాడని మండిపడ్డ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించి... ఒక్క కేజీ కూడా కొనలేదు జగన్
- వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఆక్వా రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి
- వైసీపీ పాలనలో రైతులు మోసపోయారు... కూటమి పాలనలో రైతులు నమ్మకంగా ముందుకు సాగుతున్నారు
- రైతు సంతోషం కోసం, అన్నదాత ఆర్థిక అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్న మంత్రి అచ్చెన్నాయుడు

అనంతపురం, ఎల్లో సింగం

వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభాప్రాంగణం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ , పశు సంవర్ధక , మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**సరళీకృతంగా యూరియా సరఫరా**

వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం మరియు వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్.ఎస్.కే. ల ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. రాబోయే రబీ కాలానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. 50% ప్రయివేటు డీలర్లు, 50% ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా గతంలో అమ్మగా, ప్రభుత్వానికి రవాణా ఖర్చులు పెరిగినప్పటికీ, 70% ప్రభుత్వం ద్వారా మరియు 30% ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అమ్మకాలు ప్రారంభించామని అన్నారు. %=ూఖ% సేవలు మరింత మెరుగుపరిచామని, %=జూ% ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరానికి సరాసరి %=ూఖ%ల ద్వారా 255 కోట్ల విలువ చేసే యూరియా అమ్మకాలు జరగగా, కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 సంవత్సరంలో %=ూఖ%ల ద్వారా 292కోట్ల విలువ చేసే యూరియాను సరఫరా చేసామని తెలియజేశారు.

**విత్తనాలు & భీమా అందచేస్తూ ప్రోత్సాహకాలు**

వైసీపీ కాలంలో విత్తనాలు ఆలస్యంగా, తక్కువ నాణ్యతతో చేరాయని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు రాయితీతో 4.08 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందించామని తెలిపారు. కంటింజెంట్ విత్తనాలను 80% రాయితీతో ఇచ్చామని అన్నారు. పంటల భీమా విషయంలో వైసీపీ హయాంలో రైతులు మోసపోయారని, ఉచిత భీమా అంటూ మోసగించి, ప్రీమియం చెల్లింపులు చేయకుండా వదిలేశారని మండిపడ్డారు. 2019 తరువాత పంటల భీమా పూర్తిగా విఫలం అయిందని, 2018-19 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి భీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 2020-21లో ఖరీఫ్ కి మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, తరువాత %ూవీఖీ%తో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తాం అని ప్రకటించి, రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండిటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చి, 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి, రైతులను నట్టేట ముంచారని, దీని కారణంగా 2022-23 రబీ నుండి రైతులకు భీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కూటమి కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచి, సమయానికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టంచేశారు.

**ఉద్యాన పంటలు & వాణిజ్య పంటల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు**

గత ప్రభుత్వం 9 ఉద్యాన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించిందని, ఏ ఒక్క పంటలో ఒక్క కేజీ అయినా కొనుగోలు చేయలేదని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం సాంప్రదాయ పంటలతో పాటుగా వాణిజ్య పంటల ధరలు కూడా పడిపోయినప్పుడు, రైతులకు అండదండగా నిలిచి వారిని ఆదుకుందని అన్నారు. %ఎఱ% బర్లీ పొగాకు ధర పడిపోతే 271 కోట్లు వెచ్చించి 20,000 మిలియన్ కిలోల కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలను కూడా కొంటామని, ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 3 సందర్భాలలో టొమాటో ధర పడిపోతే, 4599 మెట్రిక్ టన్నుల టొమాటో పంటను కొనుగోలు చేసి 11.25 కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళు ఉల్లి కొనుగోలు చేసి 6.45 లక్షలు చెల్లించామని, 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం క్వింటాకి రూ.1200/-లు మద్దతు ధర ప్రకటించి,




ఇచ్చిన మాటకు కట్టుబడి, అదే ధరకు ఉల్లి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. కోకో ధరలు పడిపోతే 3776 మంది రైతుల నుండి కేజీకి రూ.50/- అదనంగా ఇచ్చి కొనుగోలు చేసాము. ఇందుకు గాను 11.8 కోట్లు చెల్లించాము. తోతాపురి మామిడి ధర పడిపోతే, 51వేల మంది రైతుల నుండి 4.3 లక్షల టన్నుల మామిడి కొనుగోలు చేసి కేజీకి రూ.4/-లు చొప్పున 171 కోట్లు చెల్లించాము. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చీకి క్వింటాకి రూ.11,781/-లు మార్కెట్ జోక్యపు ధరను కల్పించాము. ప్రభుత్వం నుండి హామీ లభించటంతో మార్కెట్లో మిర్చీ ధర స్థిరీకరించబడి రూ.11,781/-లు కంటే అధికంగా ట్రేడ్ అయింది. దీంతో %వీఞ% పథకం అమలు చేయాల్సిన అవసరం రాలేదు. 2017లో మిర్చీ ధరలు పడిపోతే ప్రభుత్వం 55 వేల మంది రైతులకు క్వింటాకి రూ.1500/- చొప్పున 130 కోట్లు చెల్లించాము. అదే మీ ప్రభుత్వం హయాంలో 2020 సంవత్సరంలో మార్కెట్ ధర 12000/-లు ఉంటే మద్దతు ధర రూ.7000/-లు ప్రకటించి కొనడానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ధరలు పడిపోయినప్పుడు రైతులను ఆదుకోవడానికి ధరలు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి, 2025-26 బడ్జెట్ లో 300 కోట్లు కేటాయించాము. అదనంగా అవసరం అయితే పెంచడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత %-% సుఖీభవ పథకం అమలు కోసం బడ్జెట్ లో 6300 కోట్లు కేటాయించాము. ప్రతి రైతుకీ రూ.20,000/- ప్రకటించడమే కాకుండా, మొదటి విడతగా రూ.7000/- చొప్పున రూ.3,174/- కోట్లు చెల్లించాము. (2,343 కోట్లు రాష్ట్ర వాటా o 831 కోట్లు కేంద్రం వాటా). దీనివల్ల 46.86 లక్షల మంది రైతులు లబ్ది పొందారు.

**ఉద్యానవన పంట హబ్ గా రాయలసీమ**

రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన పంటల హబ్ గా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని, గత ప్రభుత్వ పాలకులు సర్వనాసనం చేసారు. డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని రాయలసీమలో ప్రతి ఎకరానికి 100% ఇవ్వాలనే సంకల్పంతో 2014-19లో ప్రణాళికాబద్ధంగా పనిచేసాము. అందులో భాగంగా డ్రిప్ పరికరానికి మా ప్రభుత్వం 90 శాతం రాయితీని కల్పించగా, మీ ప్రభుత్వం దానిని 70% కి తగ్గించింది. %ూజ ఽ ూ%లకి కూటమి ప్రభుత్వం ఇచ్చిన 100% రాయితీని, 90%కి తగ్గించింది. అదేవిధంగా, మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు చెల్లించాల్సిన 1166 కోట్ల బకాయిలను చెల్లించకపోవటంతో, రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్ పూర్తిగా సర్వనాసనం అయింది. దీంతో కేంద్రం ఇచ్చే నిధులను ఉపయోగించుకోవడానికి కూడా కంపెనీలు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక, గత ప్రభుత్వం చెల్లించకుండా ఉంచేసిన బకాయిలను చెల్లించటంతో పాటు, రాయలసీమ జిల్లాకు రాయితీని 70% నుండి 90%కి పెంచాము. అదేవిధంగా, %ూజ ఽ ూ% రైతులకి 90% నుండి 100% రాయితీని పెంచాము. కూటమి ప్రభుత్వం వచ్చాక, గత ప్రభుత్వం చెల్లించకుండా ఉంచేసిన బకాయిలను చెల్లించటంతో పాటు, రాయలసీమ జిల్లాకు రాయితీని 70% నుండి 90%కి పెంచాము. అదేవిధంగా, %ూజ ఽ ూ% రైతులకి 90% నుండి 100% రాయితీని పెంచాము. దీంతో, మైక్రో ఇరిగేషన్ అమలులో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానం పొందింది. అదేవిధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో, ఆయిల్ పామ్ సాగులో కూడా మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానం లో ఉండగా, గత %జూ% ప్రభుత్వంలో ఆయిల్ పామ్ సాగుకి కేంద్రం ఇచ్చే నిధులు కూడా వారు వినియోగించుకోలేదు. దీనివలన రైతులు రూ.194/-ల మొక్కను బ్లాక్ మార్కెట్ లో రూ.400/- నుండి రూ.500/- వరకు కొనాల్సిన పరిస్థితి వచ్చింది. కాని మా ప్రభుత్వం అదే ఆయిల్ పామ్ మొక్కని రాయితీ పై ఉచితంగా రైతులకు అందిస్తున్నాము.

**వైసీపీ ప్రభుత్వం పశు భీమా, ఆరోగ్య శిబిరాలను పూర్తిగా నిలిపివేసింది**

పశు భీమా పథకాన్ని, పశు ఆరోగ్య శిభిరాలను గత %జూ% ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి మూగ జీవాల ఉసురు తీసారు. కూటమి ప్రభుత్వం 13957 పశు ఆరోగ్య శిభిరాలను నిర్వహించి,సకాలంలో మూగ జీవాలకు ఉచిత వైద్యం మరియు మందులు సరఫరా చేసాము. పశు భీమా ప్రీమియం గతంలో రైతు 50% చెల్లిస్తే, 50% ప్రభుత్వం భరించేది. కూటమి ప్రభుత్వం వచ్చాక, పశు రైతులను ఆదుకోవడానికి 85% ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. పశు భీమా పరిహారం 37,500/- నుండి 50,000/-లకు పెంచాము. 100% సబ్సిడీతో గడ్డి విత్తనాలను 50% సబ్సిడీతో పసుగ్రాసాన్ని అందిస్తున్నాము. 25,000 గోకులాలను నిర్మించాము. కృత్రిమ గర్భధారణ స్ట్రా ధరను రూ.500/-ల నుండి రూ.150/-కి తగ్గించాము.

**మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం**

వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను దెబ్బతీశింది. కానీ కూటమి ప్రభుత్వం సముద్ర వేట నిషేధ కాల భృతిని కుటుంబానికి రూ.10,000/- నుండి రూ.20,000/-లకు పెంచాము. తద్వారా, అర్హులైన 1,21,433 మంది మత్స్యకారులకు 242.8కోట్లు చెల్లించాము. గతంలో అనేక కారణములు చెప్పి తొలగించిన 21,000 మంది మత్యకారులకు పథకాన్ని వర్తి%శీ%పచేసాము. గత ప్రభుత్వం బకాయి పడ్డ మత్యకారులకు ఇచ్చే డీజిల్ రాయితీని మా ప్రభుత్వం చెల్లించి, ప్రస్తుత బడ్జెట్ లో 50కోట్ల రూపాయలు కేటాయించాము. మరణించిన 63 మంది మత్య కారులకు 3.15కోట్లు నష్ట పరిహారం చెల్లించాము. సముద్ర తీర మత్స్య కారులు దూర ప్రాంతానికి వేటకు వెళ్ళకుండా తీరానికి దగ్గరలో చేపలు దొరికే విధంగా చేయడానికి 770 లక్షలు పెట్టి 22 కృత్రిమ అవాసాలు ఏర్పాటు చేసాము. ఇంకో 175 ఏర్పాటు చేస్తాము. మత్యకారుల ఆదాయం పెంచడానికి సముద్రపు నాచు పెంపకాన్ని రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నాము. ఇందుకు 1250 మత్యకార మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చాము. %ూవీఖ% క్రింద 404 యూనిట్ల పడవలు మరియు ఇంజన్లు సరఫరా చేసాము. 30 కోట్లతో తీరప్రాంత ఆవాసాల్లో మౌలిక వసతులు పెంపుచేస్తున్నాం. మంచినీటి మత్యకారుల హక్కులు కాపాడటానికి జీవో ఎమ్ ఎస్ నెం 27 ద్వారా జీవో ఎమ్ ఎస్ నెం 217 ను రద్దు చేశాం. ఆక్వా రైతులను ఆదుకోవడానికి యూనిట్ కి రూ.1.50/- సబ్సిడీ రేటుతో విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇందుకు గత సంవత్సరం 803 కోట్లు ఖర్చు చేశాం. 88 కోట్లతో బాపట్లలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సరళతరం చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# వైసిపి ప్రతిపక్షం కాదు విష వృక్షం

- శెట్టిబలిజలను OCలలో కలిపేశారని ఆ సత్య ప్రచారం చేశారు
- కోనసీమ వైసిపి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అవగాహన లేని వ్యాఖ్యలు చేయటం దుర్మార్గం
- రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం ఇది పూర్తిగా అవాస్తవం
- కేవలం రైతులను భయాందోళన గురిచేసి రాజకీయ లబ్ది పొందాలని దురుద్దేశంతో వైసిపి విష ప్రచారం నీకి తెరలేపింది

అమరావతిఎల్లో సింగం

విషప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు.రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చీర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు.మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు.మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా పని చేసిన జగ్గిరెడ్డి అవగాహన లోపం ఉందనేదిఆయన మాటలతీరుతో అర్ధమవుతోందన్నారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తి కనీసఅవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు.శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని సుభాష్ స్పష్టం చేశారు.ఫొటోలతో ప్రచారం చేసుకోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు అని, తమకు వారిలా ఫోటోలు పిచ్చి లేదని మంత్రి తెలియజేశారు. ఫోటోల పిచ్చితోనే 11 స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని సుభాష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ధోరణిని మార్చుకోకపోతే ఒకటికే పరిమితం కావలసి వస్తుందన్నారు, బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈనెల 12న విజయవాడలో బిసి మంత్రులు శాసనసభ్యులతో సమావేశం కూడ నిర్వహిస్తున్నామన్నారు.స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బిసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. బిసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని సుభాష్ తెలియజేశారు. చవాకులు మాట్లాడుతు న్నారన్నారు. యూరియా పై కూడ రైతుల్లో అనవసరం భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



పరిపాలనదక్షత వల్ల రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం ఇది పూర్తిగా అవాస్తవమన్నారు.కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని సుభాష్ వెల్లడించారు.జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారనికానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామనిఆయన వివరించారు.ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు.మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుందని సుభాష్ చెప్పారు.వాస్తవాలు ఇలా ఉంటే, కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన విమర్శించారుగత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపింది, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు.

## ప్రజల ఆరోగ్యం మా ధ్యేయం... నగర శుభ్రత మనందరి బాధ్యత

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 43.. 44 డివిజన్లలో ఆకస్మిక పర్యటన

రాజమహేంద్రవరం :ఎల్లో సింగం

ప్రజల ఆరోగ్యం తమ ధ్యేయమని, అలాగే నగర శుభ్రత మనందరి మాధ్యత అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. మంగళవారం ఉదయం ఆయన స్థానిక 43... 44 డివిజన్లలో జనసేన పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షులు వై శ్రీను, ఆయా డివిజన్ల ఇన్‌ఛార్జ్‌లు తదితరులతో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. సదరు డివిజన్‌లో శానిటేషన్ ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించారు. డివిజన్‌లోని మస్తర్ల కార్యాలయానికి వెళ్లి అన్ని రికార్డులను పరిశీలించారు. సదరు డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. డ్రైనేజీల్లో పేరుకుపోతున్న సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి మురుగునీరు సక్రమంగా పారేలా చూడాలన్నారు. సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి మురుగునీరు సక్రమంగా పారేలా



చూడాలన్నారు.డివిజన్లో నిత్యం పారిశుద్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, రికార్డులను సక్రమంగా రాయాలంటూ సూచించారు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామంటూ శానిటరి ఇన్స్పెక్టర్, సిబ్బందిని హెచ్చరించారు. సిల్టు లేకుండా నిత్యం డ్రైనేజీలను శుభ్రం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపం కనిపించినా సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, నగర పరిశుభ్రతే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. స్థానిక టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## కోతలు లేకుండానే ఆపరేషన్ చేయడం RIVEA VASCULAR INSTITUTE ప్రత్యేకత



మహిళల్లో ఫైబ్రాయిడ్స్, పురుషుల్లో ప్రోస్టేట్ గ్లాండ్ వాపు వంటి వివిధ వ్యాధులకు కోతలు లేకుండానే ఆపరేషన్ చేయడం RIVEAవేస్కులర్ ఇన్స్టిట్యూట్ ప్రత్యేకత అని ప్రముఖ వైద్యులు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు, కావలి బ్రాంచ్ల ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం చాలాచోట్ల కోతలు పెడుతూ వైద్య సేవలు అందిస్తున్నారని, వాటన్నింటికి భిన్నంగా చిన్న పిన్ సైజ్ హోల్ ద్వారా ట్రీట్మెంట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళలు తమ జీవిత కాలంలో 60 శాతం ఫైబ్రాయిడ్స్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గతంలో ఇలాంటి జబ్బులకు సర్జరీలు చేసేవారిని, ఇకపై అలా లేకుండా కేవలం చిన్న సైజు హోల్ ద్వారా ట్రీట్మెంట్ ఇస్తామన్నారు. ఈ ట్రీట్మెంట్ ద్వారా రోగులు చాలా వేగంగా కోలుకోవడంతో పాటు వెంటనే వారి పనులు వారు చేసుకునే విధంగా ఉంటుందన్నారు. ఈ సీఎంఈ ద్వారా ప్రజలకు ఈ చికిత్స విధానాలపై మరింత అవగాహన ఏర్పడుతుందన్నారు. %=×ఎజూా% ఇన్స్టిట్యూట్లో వ్యాస్క్యులర్ డిపార్ట్మెంట్ ద్వారా అత్యుత్తమ వైద్య సేవలు అందించినట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. అడ్వాన్స్ ఇమేజింగ్ ఆపరేషన్ థియేటర్ ను ఇన్స్టిట్యూట్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు RIVEA వేస్కులర్ ఇన్స్టిట్యూట్ అనేది ఈ తరహాలో దేశంలోనే మొట్టమొదటి హాస్పిటల్ గా వెల్లడించారు. అడ్వాన్స్ వరల్డ్ క్లాస్ ఫుడ్ కేర్ ట్రీట్మెంట్ హాస్పిటల్ అందించినట్లు వెల్లడించారు.

డాక్టర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ.. దేహంలో ఎలాంటి సర్జరీ లేకుండా మూసుకుపోయిన రక్తనాళాలను సరిచేసి రక్త సరఫరాను మెరుగుపరచడమే లక్ష్యంగా ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది తెలిపారు. బోధ కాలుకు చికిత్స అందించి సరి చేసే ఏకైక ఇన్స్టిట్యూట్ ఇదేదని స్పష్టం చేశారు. దేశంలో సంవత్సరానికి 20 లక్షల మందికి డయాబెటిస్ కారణంగా కాళ్లు తొలగించాల్సి వస్తుందని, అందులో మార్పు తీసుకొచ్చే విధంగా వేస్కులర్ సర్జరీలు చేస్తామన్నారు. గుండెకు రక్త సరఫరా అందించే రక్తనాళాలు మూసుకుపోయినా ఈ ట్రీట్మెంట్ ద్వారా సరి చేయవచ్చని వెల్లడించారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు ట్రైనింగ్

గుంటూరు, ఎల్లో సింగం

మిషన్ శక్తి సంకల్ప్ లో భాగంగా, ఉన్నత విద్య వృత్తి శిక్షణ నైపుణ్యాభివృద్ధి చొరవ ద్వారా మహిళల సాధికారత అనే అంశము మీద, మంగళవారం గుంటూరులో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ వుమెన్ నందు డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు ట్రైనింగ్ ను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణయ్య ,సర్కిల్ ఇన్స్పెక్టర్, %ూా% కళాశాల విద్యార్థులలో డ్రగ్స్, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి అంశాలపై మరియు బాలికలు ఫోన్లు వాడుకలో పాటించవలసిన అప్రమత్తత గూర్చి అవగాహన కలిగించారు. శైలజ బాయ్ గారు ఏడి సర్వీసెస్ ,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం వారు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఏమేమి అవకాశాలు కల్పిస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ వారి వెబ్ పోర్టల్ గురించి, ఏఐ టెక్నాలజీ గురించి, నైపుణ్యం వల్ల పనిలో నాణ్యత ఎలా మెరుగుపరుచుకోవచ్చు అనే అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కే పద్మ అడ్వకేట్ లీగల్ కౌన్సిలర్ డొమెస్టిక్ వయోలెన్సు సెల్లు ద్వారా ప్రభుత్వం వారు నుంచి




సేవలు జెండా అవేర్నెస్, టోల్ ఫ్రీ నెంబర్లు గూర్చి అవగాహన కల్పించారు. కె శాంతిభూషణ గోపి ,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వన్ స్టాప్ సెంటర్, మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్లో అందించు ,5 రకాల సేవలు గూర్చి పిల్లలకి అవగాహన కలిగించారు. టి శ్రీవాణి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పిల్లలకు కావాల్సిన అన్ని రకాల మద్దతులు గైడెన్స్ మిషన్ శక్తి ద్వారా, మిగతా డిపార్ట్మెంట్ల ద్వారా తెలియజేశారు

# జగన్ కు తెలిసింది విషప్రచారం.. చంద్రబాబుది ఆచరణాత్మక విధానం : ప్రత్తిపాటి

- జగన్ .. వైసీపీనేతలు ఉనికికోసమే లేని సమస్యలు ఉన్నట్టు మాట్లాడుతున్నారు.
- పీపీపీ విధానం లేకుండా ప్రపంచం లో ఎక్కడైనా అభివృద్ధి జరుగుతుందా?
- రాష్ట్రంలో ఎరువల కొరత జగన్.. ఆయన అవినీతి మీడియా సృష్టే
- సూపర్ సిక్స్ పథకాలు కంటే సూపర్ హిట్ సభ రెట్టింపు విజయవంతమవుతుంది.
- అనంతపురంలో నేడు జరిగే ప్రభుత్వ బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చానని చెప్పుకుంటున్న జగన్.. వాటిని సకాలంలో పూర్తిచేసి పేదవిద్యార్థులకు ఎందుకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అనేది ప్రపంచవ్యాప్తంగా అన్నిరంగాల్లో ఉందని, ఆ విధానం లేకుండా ఏ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో జగన్ చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ –సూపర్ హిట్ విజయోత్సవ సభా నిర్వహణలో భాగంగా ప్రత్తిపాటి ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. సభను విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ప్రత్తిపాటి, అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస, మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్, చిప్ విప్ జీ.వి. ఆంజనేయులు మరియు ఎమ్మెల్యే లతో కలిసి అనంతపురం సమీపంలోని ఇంద్రప్రస్థనగర్లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం తాడిపత్రి శాసనసభ్యులు జే.సి. అస్మిత్ రెడ్డి నీ, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఏలూరి సాంబశివరావు, అరిమల్ల రాధాకృష్ణ, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు గారితో కలిసి జనసమీకరణ ఏర్పాట్లు చర్చించారు. మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడమే తప్ప జగన్ చేసిందేమీ లేదు..జగన్ కేవలం దోపిడీ కోసమే వైద్య కళాశాలలను తీసుకొచ్చినట్టు ఉందన్న ప్రత్తిపాటి.. నిజంగా రాష్ట్ర వైద్యరంగాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన ఆయనకుంటే కళాశాలలు నిర్మించేవాడన్నారు. మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదన్నారు. జగన్ ది ప్రచార ఆర్భాటమైతే.. చంద్రబాబుది ఆచరణాత్మక విధానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ చంద్రబాబుది ఆచరణాత్మక విధానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్ని కూటమిప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. జగన్ కు తెలిసింది విషప్రచారమేనని, వైసీపీ విధానాలతో విసుగెత్తే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎంతగా విజయవంతం అయ్యాయో,



సూపర్ హిట్ బహిరంగసభ అంతకు రెట్టింపు విజయవంతమవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. 15 నెలల్లో ప్రజలకు చేసిన మంచిని చెప్పుకోవడానికే తమ ప్రభుత్వం సూపర్ హిట్ సభ నిర్వహిస్తోందన్నారు. జగన్ లా పరదాల మాటున, నాలుగ్గోడల మధ్యన కూర్చుని ప్రజల్ని ఏమార్చడం తమ నాయకుడికి తెలియదని, ప్రజల్లోకి వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి ఆలోచనలు పంచుకుంటున్న నాయకుడిగా చంద్రబాబు కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ చేసిన విధ్వంసంతో పాటు ఎన్నోకష్టాలు, ఇబ్బందులు, సవాళ్లున్నా కూడా చంద్రబాబు ఇన్ని పథకాలు ఎలా అమలుచేస్తున్నారా అని ప్రజలే ఆశ్చర్యపోతున్నారన్నారు. రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులు రావడం.. ఆ ఫలాలుప్రజలకు అందడం సామాన్య విషయం కాదుపెట్టుబడుల ఆకర్షణలో ప్రపంచమంతా రాష్ట్రంవైపు చూసే పరిస్థితి వచ్చిందని, అందుకు కారణం పారిశ్రామికవేత్తల్లో చంద్రబాబు పట్ల ఉన్న విశ్వసనీయత, నమ్మకమేనని ప్రత్తిపాటి తెలిపారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానుండటం..వాటి ఫలితాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం .. ప్రజలు ఛీ కొట్టాక విషప్రచారమే లక్ష్యంగా వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. తమను ప్రజలు మర్చిపోయారని గ్రహించే వైసీపీనేతలు, జగన్ ఉనికికోసం లేని సమస్యలపై నానాయాగీ చేస్తోందన్నారు. రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలున్నా, కేంద్రం నుంచి సరఫరా అవతున్నా .. ఎరువల కొరత అంటూ జగన్, ఆయన అవినీతి మీడియా కట్టుకథలు అల్లుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు.

# యూరియాపై గందరగోళం సృష్టిస్తున్నారు

## - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

(శ్రీకాకుళం)(ఏలో సింగం):
బస్తాలు స్టాక్ పెట్టుకొని ఈ వేళ ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రైతు సోదరులందరికీ నేను ఒకటే విన్నవిస్తున్నా ప్రతి ఒక్క రైతుకి ప్రతి ఎకరాకు మొదటి విడతగా 25 కేజీలు, రెండో విడతగా 25 కేజీలు, మూడో విడతగా 25 కేజీ మొత్తం 75 కేజీలు అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రతి ఎకరాకు భూమి ఉన్న లేదా భూమి సాగు చేస్తున్న కౌలు రైతుకు గాని ప్రతి ఒక్క ఎకరాకు మేము యూరియా ఇచ్చే పూర్తి బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఏ రైతుకైనా మాకు ఈ తడవ, మొదటి విడత ఈ ఎకరాకు 25 కేజీలు అందలేదని నిస్సందేహంగా మా ఉన్న ఆర్బికేలు గాని, గ్రామ సచివాలయాలకు గాని వచ్చి వార్డు సచివాలయం వచ్చి మీరు అడగొచ్చన్నారు. లేనప్పుడు మీకు టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చామని, ఆ నెంబర్‌ను మీరు సంప్రదించినట్లైతే టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చామని, ఆ నెంబర్‌ను మీరు సంప్రదించినట్లైతే తప్పకుండా మీకు యూరియాని అందిస్తామని చెప్పారు. సబ్సిడీ ద్వారా మీకు 70శాతం, గతంలో 50శాతం ఉండేది 50శాతం మార్కెట్ కి ఇచ్చేవాళు ్ళ మిగతాది మార్కెట్లో కొనుక్కునేవారన్నారు. అయితే ఈ సారి 70శాతం సబ్సిడీ ఇచ్చి 30శాతం మార్కెట్లకు ఇస్తామన్నారు. ఆ 30 శాతం కూడా



ఆ 30 శాతం కూడా రూ. 300 ఎక్కువగా అమ్మితే వారిపై కఠిన చర్యలు కూడా తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి కూడా అడిగిన తక్షణమే కేంద్రం నుండి 50 వేల మెట్రిక్ టన్నులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మొదటి విడతకి ఎన్ని ఎకరాలు వరి సాగు చేవారో ఆ ఎకరాకు పాతి కేజీలు చొప్పున మేము ఇప్పుడు యూరియా సరఫరా చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. ఈరోజు 24 గంటల్లో మేము డబ్బులు వేశామని ఇది నిజమా కాదా అని ఈ సందర్భంగా అడిగారు.

# నూజివీడు వీణపై పుస్తకం విడుదల

నూజివీడు, (ఏలో సింగం):
FDDI హైదరాబాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు ముప్పిడి రచించి, సవరించి, డాక్యుమెంట్ చేసిన “నూజివీడు వీణ – అందమైన మెలోడీల మూలం” అనే కొత్త పుస్తకం మంగళవారం విడుదలైంది. మొదటి కాపీని లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ, లేపాక్షి మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీనాథ్‌కు ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందజేశారు. ఈ పుస్తకం భారతదేశపు ప్రత్యేకమైన సంగీత వాయిద్యాలలో ఒకటైన నూజివీడు వీణ యొక్క సాంప్రదాయ చేతిపనుల సమగ్ర డాక్యుమెంటేషన్. ఇది వీణ తయారీ ప్రక్రియ, ఉపయోగించిన పదార్థాలు మరియు చేతివృత్తులవారి కోసం రూపొందించిన శిక్షణా కార్యక్రమాలను



వివరంగా వివరిస్తుంది. ఈ పుస్తకం యొక్క ప్రత్యేక లక్షణం మాబు ఈ పుస్తకం ఒక నివాళి మరియు మార్గదర్శకం అని, కళాకారులను ప్రేరేపించడం మరియు సంగీత ప్రియులను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆయన నొక్కి చెప్పారు.




ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::
మా టీం ద్వారా పేద ప్రజలకు సహాయం అందిస్తూన్న అందరికి ధన్యవాదాలు తెలియ చేసిన మేము సైతం మీకోసం మేమున్నాం టీం మేము సైతం మీకోసం టీం లీడర్ మొవ్వ ఫణింద్ర ఆధ్వర్యంలో ఘనంగా నడిపిస్తూ ముందుకు సాగుతున్న విషయం తెలిసి గవర్నమెంటు అధికారులు, ప్రముఖ వ్యాపార వేత్తలు, లాయర్లు, భాదితులకి బాసటగా నిలిచి నేడు దివ్యాంగులకు మరియు రోడ్డు ప్రమాద బాధిత పది కుటుంబాలకు పలువురు దాతల సహాయ సహకారాలతో నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో హైవే ఆర్.ఐ. గూడపాటి భాను ప్రసాద్ తన మనవరాలు పాశర్ల మిహిర పేరున ఈ నెల నుంచి ప్రతినెల రెండు కుటుంబాలను దత్తత తీసు కొన్నారు వారికి నిత్యవసర సరుకులును ప్రతినెల అందిస్తానని తెలిపారు. అలాగే కైకలూరులో ప్రముఖ న్యాయవాది పిచికల పవన్ కాంత్ పాల్గొని ఒక కుటుంబానికి తన వంతుగా నిత్యవసర సరుకులును అందించి ప్రతినెలా అందిస్తానని చెప్పారు. ఏలూరు జిల్లా బిజెపి నాయకులు కోటప్రోలు కృష్ణ పాల్గొని తన తండ్రి దివంగత కోటప్రోలు పూర్ణ చంద్రరావు పేరుమీద ఒక్కకుటుంబాన్ని దత్తత తీసుకున్నారు ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులుని అందించారుబిజెపి నాయకులు కోటప్రోలు కృష్ణ పాల్గొని తన తండ్రి దివంగత కోటప్రోలు పూర్ణ చంద్రరావు పేరుమీద ఒక్కకుటుంబాన్ని దత్తత తీసుకున్నారు ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులుని అందించారు..అలాగే ముదినేపల్లిలో సబ్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బీ.వీ. వీరభద్రరావు పాల్గొని తన వంతుగా ఒక కుటుంబానికి నిత్యవసరకులు అందించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. వీరభద్రరావు మాట్లాడుతూ ఈ రోజుల్లో తన స్వార్థం తను చూసుకోకుండా ఎదుటివారి కష్టాలను తమ కష్టాలుగా భావించి
మేము సైతం మీకోసం మేమున్నాం టీం
మొవ్వ పణీంద్ర ,సభ్యులు ముందుకు రావడం అభినందించ దగ్గ విషయం అన్నారు. అలాగే మేము సైతం మీకోసం మేమున్నాం టీం సభ్యులు మిగిలిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ తణుకుల రవితేజ పాల్గొన్నారు. బాధిత కుటుంబాలు మొవ్వా ఫణింద్రకి కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో భూపతి రవీంద్ర ,పాగోలు విజయసాగర్ ,ధర్మ ,విజయ్ ,మధు,సాగర్ పాల్గొన్నారు .

# స్త్రీశక్తి భారం కాదు.. బాధ్యత

- స్త్రీశక్తితో సుసంపన్న సమాజం
- రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సాధికారత పాత్ర కీలకం
- మహిళలకు పసుపు కుంకుమ జాకెట్ పీస్ పంపిణీ
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

(శ్రీకాకుళం)(ఎల్లో సింగం): స్త్రీశక్తి పథకం కింద ఆర్టీసీ బస్సు ల్లో ప్రయాణించే మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు త్వరలో స్మార్ట్ కార్డులను అందజేయనున్నట్లు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని స్త్రీశక్తి పథకం ప్రచారంలో భాగంగా నగరంలోని సూర్యమహల్ జంక్షన్ నుంచి ఏడురోడ్ల కూడలి వరకు మహిళలతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలన్నింటి కంటే 'స్త్రీశక్తి' పథకం వల్ల ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నారన్నారు. మహిళల సహకారంతో స్త్రీశక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జిల్లాలోని మహిళల్లో చైతన్యం ఎక్కువ అని ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతారని చెప్పారు. సీఎంగా ఉన్నప్పటి నుంచి చంద్రబాబునాయుడు మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపించానని తెలిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తే.. ఇప్పుడు నారీశక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని అన్నారు. ఒకప్పుడు బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్ల అందించామని, ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చామని చెప్పారు. బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పిందని, ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుందని అన్నారు. స్త్రీశక్తి శక్తి బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పిందని, ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుందని అన్నారు. స్త్రీశక్తి శక్తి పథకాన్ని మహిళలు చాలా చక్కగా ఉపయోగించుకుంటున్నారని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవడం లేదని



తెలిపారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని, అందుకనుగుణంగా సహకరిస్తున్న మహిళలకు ధన్యవాదాలు చెప్పారు. ఆర్టీసీ సిబ్బందికీ ప్రయాణికులు సహకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం లభిస్తే మరింత ఉత్సాహంగా పని చేస్తామని, ప్రజలకు, మహిళలకు మరింత మేలు చేకూర్చగలమని చెప్పారు.

## మానవత్వం చాటుకున్న కార్వేటి నగరం జనసేన ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న

గంగాధర నెల్లూరు, (ఎల్లో సింగం): కార్వేటినగరం గ్రామ పంచాయతీ పరిధిలోని పీ హెచ్ యు సమీపంలో నివసిస్తున్న జానకిరామ్ (30) గత రెండు నెలలుగా తీవ్రమైన ప్రాంకియాటైటిస్ వ్యాధితో బాధపడుతున్నారు. సాధారణ కడుపు నొప్పిగా ప్రారంభమైన సమస్య, ప్రస్తుతం అత్యవసర శస్త్రచికిత్స అవసరమయ్యేంత తీవ్ర స్థాయికి చేరింది. కుటుంబంలో భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్న జానకిరామ్ ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్నారు.

ఈ పరిస్థితిని తెలుసుకున్న జనసేన పార్టీ ఇంచార్జ్, ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్ పొన్న బాధితుడిని స్వయంగా పరామర్శించి, కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన డాక్టర్ యుగంధర్, జానకిరామ్‌కు స్విమ్స్ తిరుపతి హాస్పిటల్‌కి వెళ్లేందుకు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాదు, మెరుగైన వైద్య సహాయం అవసరమైతే చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ సహకారంతో మరింత వైద్య సహాయం అందిస్తామన్న హామీను కూడా ఇచ్చారు. ఇంతవరకు ట్రీట్మెంట్ కోసం జానకిరామ్ తన ఇంటిని రూ.85,000కి తాకట్టు పెట్టిన విషయం స్థానికులను కలచివేసింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై,



బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి ప్రసాద్, జనసైనికులు బద్రి, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరీ



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలంలో చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నాడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ప్రభుత్వ విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే, హాస్పిటల్ చైర్ పర్సన్ తోయక జగదీశ్వరి హాజరయ్యారు. హాస్పిటల్ లో రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం ఆసుపత్రిలో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ నాగభూషణరావు, జియ్యమ్మవలస ఎంపిపి .బొంగు సురేష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## MSMEపార్క్ పేరుతొ మరలా రైతులను ప్రభుత్వాన్ని మోసం చేయడానికి సిద్ధపడిన జిందాల్

## 80 వ రోజుకు చేరిన జిందాల్ నిర్వాసితుల నిరసన

శృంగవరపుకోట, బొడ్డవార(ఎల్లో సింగం): జిందాల్ నిర్వాసితుల నిరసన 80 వ రోజుకు చేరింది.నిర్వాసితులు తమ భూమిని ప్రభుత్వం జిందాల్ కంపెనీకి అన్యాయం గా కట్టబెట్టింది అని అన్నారు.18 సంవత్సరాల క్రితం పరిశ్రమ పేరుతో తీసుకుంది, కానీ ఇప్పటివరకు ఎలాంటి పరిశ్రమ ఏర్పాటు చేయలేదు అని అన్నారు.నాటి నుండి నేటి వరకూ ఈ భూములు తాము సాగు చేసుకుంటున్నామని, తమ భూములు తమ ఆధీనం లోనే ఉన్నాయి అని అన్నారు. 2007 నుండి జిందాల్ ఏ నాడు కూడా భూమి పైకి రాలేదు అని అన్నారు. ఇప్పుడు 2023 లో %మీవీజు% పార్క్ పేరు తో మరలా రైతుల ను ప్రభుత్వాలను మోసం చేసేందుకు సిద్ధపడింది అని అన్నారు. మొదటి నుండి జిందాల్ కి కంపెనీ పెట్టె ఉద్దేశం లేదని, ఇది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రమే అని ఆరోపించారు. గిరిజనులము




హరిజనులము అయిన తమ దగ్గర 2007 లో ఉద్యోగాలు ఇస్తాం కంపెనీ కడతామని తక్కువ ధరకు భూములు కొట్టేసి మోసం చేసింది అని అన్నారు.జిందాల్ మోసాలు ప్రజలు గ్రహిస్తున్నారని ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని అన్నారు.

## రసాభాసగా సర్వసభ్యసమావేశం వాకౌట్ చేసిన ప్రజా ప్రతినిధులు



మదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ::

రసాభాసగా సర్వసభ్యసమావేశం వాకౌట్ చేసిన ప్రజా ప్రతినిధులు మదినేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ రోజు జరిగిన సర్వసభ్యసమావేశాలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు, మండల రెవెన్యూ అధికారి ని ప్రజల చేత ఎన్నుకోబడిన గ్రామ ప్రథమ పౌరుడు గా సర్పంచులు, ఏం.పీ.టీ.సీ.లు వివరణ కోరగా మండల రెవెన్యూ అధికారి మిడి మిడి జ్ఞానంతో మీరు ప్రశ్నలు అడగొద్దు మీరు పూర్తిగా తెలుసుకొని మాట్లాడండి మీరు కోరే అర్థం లేని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలిసిన పని లేదని దురుసుగా ప్రజలకు కష్టం,నష్టం కలగకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కలిగిస్తూ ప్రజాసేవ చేస్తు ప్రజల సమస్యలు అధికారులు దృష్టికి తీసుకువస్తే సమాధానం దాటవేస్తూ,ఆగౌరంగా మాట్లాడుతూన్న మండల రెవెన్యూ అధికారి దురుసుగా మాట్లాడటంపై ఏం.పి.టీ.సీ.లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశం నుండి వాకౌట్ చేశారు. కార్యాలయం బయటకు వచ్చి భైటాయించి మండల రెవెన్యూ అధికారి క్షమాపణలు చెప్పాలని,గాంధేయవాదంతో శాంతి యుతంగా ధర్నాని నిర్వహించి, ఏం.అర్.ఓ.పై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా కోరారు

## మానవసేవే - మాధవసేవ

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి: పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మండలం, పెద మరికి పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో నిరుపేద గిరిజనుల గృహాలకు టార్పలిన్లు మరియు దోమతెరలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు డా.బోటు రామకృష్ణ ఆధ్వర్యంలో పేద గిరిజనులకు, వృద్ధులకు చీరలు, యూత్ కు, పిల్లలకు రెడీమేడ్ దుస్తులు అందజేయడం జరిగినది. మరియు పెద్దమరికి



ప్రెసిడెంట్ హిమరిక గంగమ్మ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు కొత్తకోట లక్ష్మణరావు, కోల సీతారాం (రిటైర్డ్ రైల్వే) , అమలాపురం తవిటి రాజు, తూముల ప్రభాకర్ రావు, బొండపల్లి వెంకటరమణ, స్వచ్ఛంద సహాయకులు కోరాడ నాగరాజు మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ యమ్మల జనార్దన్ రావు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా, ఎరువులకు కొరత లేదు

**-నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించండి**

**-ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పారదర్శంగా నిత్యావసర సరుకుల పంపిణీ చేయండి..**

**-జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా**

విజయవాడ, ఎల్లో సింగం

జిల్లాలో యూరియా ఎరువులకు కొరత లేదని రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులు నానో యూరియా వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా మంగళవారం కంచికచర్లలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని, చందర్లపాడు మండలంలోని కొనయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతంగానికి అవసరమైన యూరియా ఎరువులను ప్రభుత్వం సిద్దంగా ఉంచడం జరిగిందని ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదాన్నారు. ప్రస్తుతం జిల్లాలో 4,003 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని.. మరికొంత యూరియా ఈ రోజు అందుబాటులోకి రానున్నదన్నారు. వరి నాటు వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కిలోలు వేయొచ్చని.. నాటు వేసిన 30 రోజులకు రెండో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు వేసిన 60 రోజులకు మూడో విడతగా ఎకరానికి 30 కిలోలు వేసేలా రైతులలో అవగాహన కల్పించాలన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ భయాందోళనకు గురిచేసేలా సోషల్ మీడియాలో వదంతులను వ్యాప్తి చేస్తే చర్యలు తప్పవన్నారు. అన్నదాతలకు ప్రతిఒక్కరూ అండగా ఉండాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. అపోహలను నమ్మవద్దని ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేసి అపోహలను నమ్మవద్దని ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చన్నారు. అనంతరం నందిగామ మండలం ఆడవిరావులపాడు గ్రామంలో చౌక ధరల దుకాణాన్ని జాయింట్ కలెక్టర్ ఇలక్కియా తనిఖీ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను కార్డుదారులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 957 రేషన్ షాపుల ద్వారా 5 లక్షల 90,243 కార్డుదారులకు 8వేల



మెట్రిక్ టన్నులు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన 57,వేల 690 మంది కార్డుదారులను గుర్తించామని వారికి రేషన్ డీలర్లు ద్వారా ఇంటి వద్దనే నిత్యావసర సరుకులను అందజేసే ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దానిపై క్యూ.ఆర్.కోడ్ ఏర్పాటు చేస్తున్నామని, మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేసి రేషన్ సరఫరాపై కార్డుదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని జాయింట్ కలెక్టర్ ఇలక్కియా అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో శ్రీ కె. బాలకృష్ణ, ఏడిఎ.శ్రీనివాస్, డిఏఎస్ వెంకటస్వామి, కంచికచర్ల, చందర్లపాడు తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు

# చెరువులు.. పల్లె ప్రగతికి ఆధారాలు

**- ట్రిపుల్ ఆర్ పథకాన్ని సద్విని యోగం చేసుకోవడం ముఖ్యం**

**-జల వనరులు నీటి సామర్థ్యం పెంపుపై దృష్టిపెట్టాలి**

**-8 చెరువులకు రూ. 14.19 కోట్లతో పనులకు ప్రతిపాదనలు**

**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, ఎల్లో సింగం

చెరువులు పల్లెల ప్రగతికి ఆధారాలని.. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పాదకత %-% అన్నదాతల ఆదాయాల పెంపు వంటి బహుళ ప్రయోజనాలకు చెరువులు చిరునామా అని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్ఆర్ఆర్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్ఆర్ఆర్) పథకానికి సంబంధించి జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు, తాగు నీటి అవసరాలను తీర్చే చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా, భూగర్భ జలాల రీఛార్జ్ జరిగేలా ప్రత్యేక పనులు చేపట్టాల్సిన అవసర ముందన్నారు. నీటి వనరుల సుస్థిర నిర్వహణకు సామాజిక భాగస్వామ్యంతో పాటు స్వయం సమృద్ధి వ్యవస్థల మద్దతు అవసరమన్నారు. ట్రిపుల్ ఆర్ పథకం కింద తాజాగా మైలవరం, విజయవాడ రూరల్, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని ఎనిమిది చెరువులు, నీటి వనరుల అభివృద్ధికి సంబంధించి రూ. 14.19 కోట్లతో పనులను ప్రతిపాదించడం జరిగిందని.. తాజా సమావేశంలో నిపుణులు సూచించిన అంశాల మేరకు ట్రిపుల్ ఆర్ పథకం లక్ష్యాలు నెరవేరేలా డీపీఆర్‌లు ఉండేలా చూడాలన్నారు. చెరువు కట్టల పటిష్టీకరణ, సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటుతో పర్యాటకంగా కూడా అభివృద్ధికి వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.మోహన్‌రావు, కమిటీ కన్వీనర్ పి.గంగయ్య, కేంద్ర జల సంఘం నుంచి నామినేట్ అయిన డీడీ కె.శంకర్, సైంటిఫిక్ ఆఫీసర్ టి.వెంకటగిరి, డ్వామా పీడీ ఎ.రాము, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎస్.విద్యాసాగర్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సజావుగా ఎరువుల సరఫరా

విజయవాడ, ఎల్లో సింగం

జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, గౌరవ ముఖ్యమంత్రివర్యుల సూచనల మేరకు ఎరువుల పంపిణీ జరుగుతోందని.. ఎక్కడా యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. జి.కొండూరులో పర్యటించారు. డ్రోన్ల ద్వారా నానో యూరియాను పిచికారీ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని.. రైతులు అవసరం మేరకు యూరియా, ఇతర ఎరువులను వినియోగించాలని, సమీప సొసైటీలో ఎరువుల నిల్వలు, వచ్చే వారం రోజుల్లో కొత్తగా వచ్చే ఎరువుల పరిమాణం, నానో యూరియా ప్రయోజనాలు, యూరియాను ఏ దఫా ఎంత వేయాలి.. తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 32 డ్రోన్ల ద్వారా నానో యూరియా స్ప్రేయింగ్ డెమో నిర్వహిస్తూ రైతులకు



అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ఎరువుల రవాణా, సరఫరాపై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు ఎరువులను అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# శాఖలన్నీ సమన్వయంతో పని చెయ్యాలి

**-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, ఎల్లో సింగం

శాఖలన్నీ సమన్వయంతో పని చెయ్యాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖధిపతులందరూ సమన్వయంతో పని చెయ్యాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు వర్క్స్ డివిజన్, ప్రాజెక్ట్స్ డివిజన్ సమన్వయం చేసుకొని పనుల్లో జాప్యం లేకుండా పని చేయాలన్నారు. కొండ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా సంతృప్తికరంగా లేదన్నారు, దానికి ఒక పరిష్కారాన్ని తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని మరుగుదొడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలన్నారు, ముఖ్య ప్రదేశాలలో మరుగుదొడ్లు తో పాటు స్నానపు గదులు కూడా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ఆస్తులన్నిటిలో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, కళ్యాణ మండపాలు కమ్యూనిటీ హాళ్ళు, కర్మల భవనాలు, పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరంలో దోమలు లేకుండా నివారణ చర్యలు కచ్చితంగా తీసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యం అధికారులను ఆదేశించారు. అనధికార బ్యానర్లు ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. నగరంలో నూతన పార్కులను అభివృద్ధి చేయాలని ఉద్యానవన విభాగం ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో పని చేయాలని అన్నారు. అనధికార బ్యానర్లు ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. నగరంలో నూతన పార్కులను అభివృద్ధి చేయాలని ఉద్యానవన విభాగం ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో పని చేయాలని అన్నారు. స్ట్రీట్ వండర్లా జోనింగ్, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకుని, వారి సమన్వయంతో చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు కే.ప్రభుదాస్, కే షమీ, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, ఎగ్జామినర్ అఫ్ ఎకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కమ్యూనిజానికి అంతం లేదు - కమ్యూనిస్టులకు మరణం లేదు - కూనంనేని

**- దేశం ప్రమాదపు టంచును ఉంది బాగం**
**- సురవరం స్ఫూర్తితో ముందు కు సాగాలి**
**- ఘనంగా సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ నివాళ్లర్పించిన పలువురు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కమ్యూనిజానికి అంతం లేదు, కమ్యూనిస్టులకు మరణం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష అధ్యక్షతన జరిగిన ఈ సభలో సంతాపతీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ సురవరం జీవితం తెరిచిన పుస్తకం అన్నారు.విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ జెండాను చేతబూని విద్యారంగ సమస్యలపై గళం ఎత్తిన సుధాకర్ రెడ్డి యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘంనేతగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎదిగారని చెప్పారు. తొలినాళ్ల నుండి ప్రశ్నించే తత్వం ఉన్న ఆయన చట్టసభల్లో ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తి పాలకులను నిలదీసేవారని చెప్పారు.పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ప్రజలచే ఎన్నుకోబడ్డ ఆయన నల్గొండ జిల్లా ఫ్లోరైజ్ సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించారని చెప్పారు. 83 ఏళ్లపాటు జీవించిన ఆయన64 సం.లుగా ప్రజాజీవితాన్ని గడిపారని చెప్పారు.ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు పలు ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు సైతం తరలివచ్చారని, రాగద్వేషాలకు తావులేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పెద్ద ఎత్తునప్రచారాన్ని, ప్రసారాలు చేశాయని చెప్పారు. కమ్యూనిస్టులు బ్రతికున్నప్పుడే కాదని, చనిపోయిన తర్వాత కూడా ఉద్యమస్ఫూర్తిని రగిలిస్తారని చెప్పారు. ఈ మధ్యకాలంలో చనిపోయిన కమ్యూనిస్టు నేతలైన సీతారాం ఏచూరి, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుల మరణంలో సైతం ఇదే చోటు చేసుకుందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలో ఉండే వారు కేవలం కమ్యూనిస్టులే అని, బూర్జువా పార్టీల మాదిరిగా తెప్పదాటేసే టైపు కమ్యూనిస్టు పార్టీది కాదన్నారు. అందుకే ప్రజాక్షేత్రంలో భారతకమ్యూనిస్టు పార్టీ వందేళ్లపాటు మనగలుగుతోందని, మరో వందేళ్లయినా ఇవే సిద్ధాంతాలతో ప్రజాశ్రేయస్సు, సంక్షేమం, కార్మికకర్షక, వ్యవసాయ కూలీలు హక్కులు, మహిళా హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందన్నారు.పదునైన ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడమే సుధాకర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు మాట్లాడుతూ దేశం ప్రమాదపు అంచులో ఉందని, దేశాన్ని పాలిస్తున్న మతతత్వ బిజేపి ప్రజలపై అప్రకటిత యుద్ధాన్ని సాగిస్తోందని చెప్పారు. ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న వారిని నిర్భందాల పాలు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇలాంచి వారిని ఎదురించ గల్ల సత్తా ఒక్కకమ్యూనిస్టులకు మాత్రమే ఉందని, అందుకే నేడు ప్రపంచం మొత్తం కమ్యూనిస్టులను కోరుకుంటుందని చెప్పారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని, వారి పస తగ్గిందని కొందరుఅంటున్నార, ఇది సత్యదూరం అన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్న రోజుల్లో ఉద్యమాల ద్వారా ప్రశ్నిస్తారని, అమరత్వం పొందిన తర్వాత స్ఫూర్తిని నింపి నిలదీసే వందలాదిగొందుకలవుతారని అన్నారు. 18 సం.లకే ఓటు హక్కు కావాలంటూ 2లక్షల మందివిద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ముందు చూపున్న నేత సురవరం అని, యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా చేసిన పోరాటం అజరామరంఅన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు ఎంతో యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా చేసిన పోరాటం అజరామరంఅన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు ఎంతో మేలని, సురవరం ఎంపిగాపనిచేసిన రోజుల్లో అనేక చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రధానభూమిక




పోషించారని,మహ్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, అటవీ హక్కుల చట్టం తేవడం లో సురవరం చేసిన కృషి మరువలేనిదన్నారు. సురవరం మరణం అనంతరం ఆయన సతీమణి సుధాకర్ రెడ్డి పేరిట ఉన్న నాలుగున్న ఎకరాల భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్ష్యంలో ప్రజలకురాసిచ్చేశారని, ఆ స్థలంలో కాలేజీ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రూ.3 కోట్ల నిధులను కూడా విడుదల చేస్తూ జీఓను తెచ్చిందన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్నా, చనిపోయినా ప్రజల మేలు కోసమే ఆలోచిస్తారని, ప్రశ్నిస్తూనే ఉంటారన్నారని చెప్పారు. సురవరం లాంటి మేధావులు లేనిలోటు తీరనిదని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్నంటే పేద, మధ్య తరగతి వర్గాలకు మేలని, కమ్యూనిస్టులు ఏకమైన నాడు రాజ్యస్థాపన సాధ్యమని చెప్పారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాజీ ఎంఎల్ఎ గుమ్మడి నర్సయ్య, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ నాయకులు అవునూరి మధు మట్లాడుతూ కమ్యూనిస్టులు చనిపోయినప్పటికీ ధృవతరాల్లో వినీలాకాశంలో వెలుగుతూనే ఉంటారని, వారి పోరాటాలు, స్ఫూర్తి నిరంతరం వారిని గుర్తు చేస్తునే ఉంటాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కమ్యూనిజం ఎప్పుడూ వాడిపోదని, కమ్యూనిస్టు నాయకులు నిరంతర జీవించే ఉంటారన్నారు. అనంతరం పినపాక ఎంఎల్ఎ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో ఓనమాలు నేర్చుకున్న తాను నేడు ఎంఎల్ఎ స్థాయికి చేరానని, దానికి కమ్యూనిస్టు పార్టీ ద్వారా పడ్డ మూలాలే అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఎంపిగా ఉన్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున పాటుపడ్డారని, ఆయన స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకు సాగాలన్నారు. వైరా ఎంఎల్ఎ రాష్ట్రస్ నాయక్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసం బ్రతికే వారని, వారిని చూస్తూ రాజకీయాలు నేర్చుకున్నామని, వారికి సమస్యల పరిష్కారం తప్ప పదవులతో పనిలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి,నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, చంద్రా నరేంద్ర, వై ఉదయ్ భాస్కర్ తో పాటు గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, మల్లెల రామనాధం,టిడిపి నాయకులు కనగాల రాములు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, అల్ల మురళీ, కంచర్లచంద్రశేఖర్,ముద్దా బిక్షంతో పాటు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కాళ్లు చేతులు వాపులు కీళ్ల నొప్పులు వ్యాధులు నిర్ధారించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుంది... జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

రంపచోడవరం (రాజవొమ్మంగి) (ఎల్లో సింగం ప్రతినిధి):

మంగళవారం రాజవొమ్మంగి మండలంలోని కింద్ర, లాగరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కింద్ర గ్రామంలోని ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ఈ ప్రాంతంలో ఏ ఏ వ్యాధులతో బాధపడుతున్నది ఆ గ్రామానికి చెందిన ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. కాళ్లు చేతులు వాపులు, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులు నిర్ధారించే విధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారు కాకినాడ జిల్లా కలెక్టర్ వారితో ఆసుపత్రిలో వ్యాధులు నిర్ధారించే విధంగా తగు చర్యలు చేపట్టే విధంగా మాట్లాడడం జరిగింది. ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఈ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిలో దోమలు నివారించే విధంగా దోమల పిచికారి చేయించినప్పుడు ఇంటి లోపల కూడా మలేరియా స్ప్రేయింగ్ చేయించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా దోమతెరలు అవసరం ఉన్న యెడల దోమతెరలు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం లాగరాయు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది గర్భిణీ స్త్రీలకు ఇక్కడ వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నది ఆయన ఆరా తీశారు. గర్భిణీ స్త్రీల పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వైద్యాధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి డేలివర్లు ప్రశాంతంగా నిర్వహించే విధంగా అందరు కృషి చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా సుమారు 7000 ఎకరాలకు కింద్ర ఆనకట్టు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జీవో నెంబర్ 3 తిరిగి పునరుదించాలని గిరిజనులు జిల్లా కలెక్టర్ వారికి దరఖాస్తు సమర్పించడం జరిగింది. ఏజెన్సీలో పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు బాగా స్వాములు కావాలని ఆయన అన్నారు.





అదేవిధంగా కింద్ర గ్రామంలో మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ పరిశీలించి ఏ విధంగా విద్యార్థులకు విద్య బోధించుచున్నది ఎప్పటికప్పుడు లెసన్ ప్లాన్ ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. జిల్లా కలెక్టర్ వారి వెంట రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ , గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, డి ఎం అండ్ హెచ్ ఓ విశ్వేశ్వర నాయుడు, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ డేవిడ్, డాక్టర్ శిరీష, తాహసిల్దార్ ఏ. వి.సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, డి ఎం ఓ జ్ఞాన శ్రీ, ఆయా పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

### రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చావడం శివరామకృష్ణ

దేవీపట్నం ఎల్లో సింగం (ప్రతినిధి):

పభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో ఘనంగా జరిగింది. పంచాయతీ కేంద్రంలోని డిఆర్ డిపో వద్ద లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు పారదర్శకంగా సబ్సిడీ సరుకులు అందించడమే కాకుండా, వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా చేయడం శుభ పరిణామం అని తెలిపారు. స్మార్ట్ కార్డులు వలన లబ్ధిదారులు తక్షణమే తమ హక్కులను పొందగలరని, అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా చేస్తాయని అన్నారు. కార్డులు పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ సదుపాయం ద్వారా తాము త్వరితగతిన నిత్యావసర సరుకులు, అలాగే ప్రభుత్వం అందించే పథకాలను సులభంగా పొందగలమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ,ముచ్చు నాగేశ్వరరావు అరకు పార్లమెంటు %దీజ% సెల్ ఉపాధ్యక్షులు,మండల తహసీల్దార్ స్టాఫ్ ఆర్ ఐ బూలక్ష్మీ,వి ఆర్ ఓ వేంకటలక్ష్మీ, సెల్సిమేన్ జ్యోతి,
ముచ్చు త్రిముర్తులు
మండల ఉపాధ్యక్షుడు,
కందికోండ గౌరిశ్వరి మాజీ సర్పంచ్, పి సి ఉపాధ్యక్షులు.
గ్రామకమిటీ అధ్యక్షులు శ్రీనివాస్
చవలం రామకృష్ణ.నీటి సంఘం అధ్యక్షులు.
స్మార్ట్ రేషన్ కార్డు దారులు
తదితరులు పాల్గొన్నారు...





# లెగసీ వ్యర్థ నిర్వహణ ప్లాంట్ (డంప్ యార్డ్)ను పరిసిలెంచిన

## పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ





ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ ఎల్లో సింగం

డోన్ పట్టణంలోని లెగసీ వ్యర్థ నిర్వహణ ప్లాంట్ (డంప్ యార్డ్)ను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ స్వయంగా సందర్శించి పరిశీలించారు. పట్టణ ప్రజల శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత కోసం చేపట్టిన ఈ కార్యక్రమం యొక్క ప్రగతిని వివరంగా తెలుసుకుని, అధికారులు మరియు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. డంప్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రత, కాలుష్య నియంత్రణ చర్యలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన మరిన్ని అభివృద్ధి చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యర్థ నిర్వహణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యర్థ నిర్వహణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రివర్యులు తెలిపారు. డోన్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించాలని మంత్రి ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, నారా చంద్రబాబు నాయుడు తో చర్చించి తక్షణమే అవసరమైనా నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# అధికారం కోసం మాత్రమే మీ ఆరాటం

## రైతు కోసం కాదు మీ పోరాటం

నందిగామ : ఎల్లో సింగం

నందిగామలో వైసిపి నేతలు అన్నదాత పోరు పేరుతో తలపెట్టిన కార్యక్రమంపై స్పందించిన నందిగామ మండల %బాజూ% చైర్మన్లు, నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మరియు కూటమి నేతలు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కోట్ల రూపాయలు ముడుపులు కూడబెట్టుకున్నవారే ఇప్పుడు రైతు కోసం పోరాటం చేస్తున్నామన్న మాటలు చెప్పడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి పాలనలో ప్రజలకు 'పిచ్చి మందు' ఇచ్చామని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు 'మంచి మందు' ఇస్తోందని స్వయంగా వైసిపి నేతలే అంగీకరించారని దానికి సంతోషం తెలియజేసారు. అలాగే, ప్రస్తుత ముఖ్యమంత్రి, ఆ సమయంలో ప్రతిపక్షనేత అయిన మా అధినేత నారా చంద్రబాబునాయుడు రైతుల కోసం చేసిన పోరాటాన్ని తలచుకోవాలన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్స్టాల్మెంట్ చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని శాసనసభలో ప్రశ్నించగానే రాత్రికి రాత్రి చెల్లించిన ఘటనను గుర్తు చేస్తూ, ఇప్పుడు వైసిపి మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు కి ఎందుకు ఆ సంగతులు గుర్తు రావడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, బ్లాక్ మార్కెట్ కి ఎక్కడా తావులేదని, అధికారులు నేరుగా పర్యవేక్షిస్తున్నారని వారు స్పష్టం చేశారు. అయితే దానిని కూడా రాజకీయం చేయాలనుకోవడం వైసిపి నేతల బలహీనతని వ్యాఖ్యానించారు. మరోవైపు, గతంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా



కేవలం తమ పార్టీ కార్యకర్తలకే ప్రయోజనాలు అందించి, మిగతా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేసిన ఘనత వైసిపిదేనని వారు తీవ్రంగా విమర్శించారు. సెక్షన్ 30 అమలులో ఉంటే ర్యాలీలు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ విషయంలో కూడా వారికి కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. పత్రిక సమావేశంలో నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలాప్రసాద్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు జమ్మలమూడి హనుమంతరావు, మద్దుకూరి రామారావు, గర్మిడి సురేష్, మాదాల సురేష్, గాడిపర్తి శ్రీనివాసరావు, చెరుకూరి సాంబశివరావు, మాగలు అప్పారావు, మండలపార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి భీమా అందజేత...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల రామభద్రపురం మండలానికి చెందిన జనసేన కార్యకర్త కోడూరు షణ్ముఖరా వు(28) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. డిప్యూటీ సీఎం జన సేన అధినేత పవన్ కళ్యాణ్ మృతుని కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరి హారం విడుదల చేశారు. సంబంధిత ధ్రువపత్రాలను జనసేన నాయకుడు మహంతి ధనుంజయ చేతులు మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ మొత్తం నేరుగా మృతుని భార్య కోడూరు సంతోషి కుమారి ఖాతాకు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గిరడ అప్పలస్వామి, జనసేన నాయకులు మజ్జి సురేష్, ముల్లు గణపతి, కనకల శ్యాం, చీమల సతీష్, షేక్ బాబ్జి, పొలారావు, చెల్లూరి చిన్న, పత్తిగుళ్ల శంకర్, పత్తిగుళ్ల చంద్రశేఖర్, పతివాడ వాసుదేవరావు, సంబు, హరి మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని గిరిజన రైతులు ఎరువుల గురించి ఎటువంటి అధైర్యపడవద్దు

## అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

రంపచోడవరం(గంగవరం) (ఎల్లో సింగం ప్రతినిధి):

గంగవరం మండలం నెల్లిపూడి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఎరువులు ఏర్పాటు చేసే కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గిరిజన రైతుకు ఎరువులు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు ఎరువులు కొరత లేకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి రైతుకు ఎరువులు అందించే విధంగా విడతలవారీగా ఎరువులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గిరిజన రైతుకు సరిపడ ఎరువులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతు సేవ కేంద్రాము సొసైటీల ద్వారా యూరియా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 2000 రూపాయల ఖరీదు గల యూరియా గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా 267 రూపాయలకు గిరిజన రైతులకు సబ్సిడీ ద్వారా ఎరువులు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా 193 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటివరకు రైతులకు సరఫరా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా నెల్లిపూడి గ్రామంలో సుమారు 3500 ఎకరాల భూమి ముకాస భూములలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు ఎరువులు విత్తనాలు అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు, మండల





వ్యవసాయ శాఖ అధికారి కింటుకూరి లక్ష్మణ్ ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలుపత్ర ఉండగా రసాయనాలు దండగ...





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి మండలం పాతబొబ్బిలి గ్రామంలో సామూహికంగా 200 లీటర్ల పలుపత్ర ద్రావణాన్ని బొబ్బిలి వ్యవసా య శాఖ ఏడీ మజ్జి శ్యామ్ సుందర్ ఆదేశాలు మేరకు మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉరిటి శంకర్రావు తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకర్రావు మాట్లాడుతూ ఈ పలుపత్ర ద్రావణం వల్ల ఈ పది రకాల ఆకులు, పువ్వులు, తులసి, కలబంద వీటి వల్ల మొక్క ఎదుగుదల పోషక విలువలు మరియు పురుగులు తెగుళ్లు నివారిం చడం జరుగుతుందని తెలిపారు. రైతులు రసాయనాలు తగ్గించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో విఏఏ తనూజ ఐ సి ఆర్ పి గౌరీ. సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

# యువతరం ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించాలి

**- స్వార్ధ రహిత రాజకీయాలకు శ్రీకారం చుడుదాం.**
**- మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువకులు రాజకీయాల్లో రాణించాలి**
**- కోవూరు నియోజకవర్గ యువతతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి చిట్ ఛాట్**

కోవూరు ఎల్లో సింగం
దేశ భవిషత్తును దిశా నిర్దేశం చేసే శక్తి యువతకు వుందన్నారు డాక్టర్ అర్జున్ రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో ఆయన కోవూరు నియోజకవర్గ యువ నాయకులతో భేటీ అయి ప్రజా సమస్యలపై చర్చించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఇంటింటి ప్రచారం చేసి తన తల్లి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించిన అర్జున్ రెడ్డి గారికి నియోజకవర్గ వ్యాప్తంగా యువతతో మంచి సంబంధా లున్నాయి.వృత్తి రీత్యా డాక్టర్ అయిన అర్జున్ రెడ్డి గారు హైదరాబాదులో వున్నప్పటికీ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో వుంటూ తన తల్లి ప్రశాంతి రెడ్డి గారి ద్వారా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటారు. నెల్లూరుకు వచ్చిన ప్రతి సారి ఎన్నికల సందర్భంగా తనతో కలిసి పని చేసిన కార్యకర్తలను కలిసి వారి సాధక బాధలతో పాటు స్థానిక ప్రజా సమస్యలు తెలుసుకుంటుంటారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి గారు కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు, విడవలూరు మండలాల నుంచి వచ్చిన యావతను ఉద్దేశించి మాట్లాడుతూ యువతరం ప్రజా జీవితంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు.యువత స్వార్ధ రహిత రాజకీయాలకు శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువకులు రాజకీయాల్లోరాణించాలన్నారు. యువ కులురాజకీయాల్లో రాణించాలన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన తన తల్లి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి అండగా ఉంటూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని డాక్టర్ అర్జున్ రెడ్డి గారు కోవూరు



నియోజకవర్గ యువతకు దిశానిదేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోవూరు, ఇందుకూరు పేట, బుచ్చిరెడ్డి పాళెం, కొడవలూరు, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి టిడిపి నాయకులు మోర్ల మురళి, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు





దేవీపట్నం సెప్టెంబర్ 9 (ఎల్లో సింగం ప్రతినిధి):
అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో జీసీసీ రేషన్ షాప్ వద్ద కూటమి ప్రభుత్వం జారీచేసిన స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్డ్స్ వల్ల దళారులకు అమ్మే బియ్యం అమ్మకాలను అరికట్టవచ్చు అని, అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే బియ్యం ప్రతి పేదవాడికి ఇచ్చేలా పాత పద్ధతినే రేషన్ ఒకటవ తేదీ నుండి పదిహేనవ తేదీ ప్రభుత్వం ఇచ్చే బియ్యం ప్రతి పేదవాడికి ఇచ్చేలా పాత పద్ధతినే రేషన్ ఒకటవ తేదీ నుండి పదిహేనవ తేదీ వరకు ఇచ్చేలా ఉత్తర్వులు జారీచేసింది. గత ప్రభుత్వంలో ఇంటింటికి రేషన్ అని గ్రామంలో ఒకరోజు మాత్రమే కేటాయించి ఆ రోజు తీసుకొని యెడల మళ్ళీ ఇచ్చే అవకాశం ఉండేదికాదు. కానీ ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం నెలలో పదిహేను రోజులలో ఎప్పుడైనా తీసుకునే అవకాశం కల్పించింది అని కూటమినాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మాగాపు బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, మాజీ సర్పంచ్ పెరుగాని ఏసు, పల్లపాటి నాగేశ్వరరావు, కొత్తపల్లి అన్నవరం, ఎమ్మార్వో కరక సత్యనారాయణ, ఎంపీడీవో,జిసిసి బృందం, పంచాయతీరాజ్ శాఖ, కూటమి నాయకులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బొబ్బిలిలో మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణం పాతకోటలో మాజీ సైనికులు ఆధ్వర్యం లో మంగళవారం నిర్వహించిన మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైనిక సంక్షేమ అధికారి కె.వి.ఎస్. ప్రసా దరావు ముఖ్యఅతిథిగా హాజరై, విజయనగరం జిల్లా కార్యాలయ సిబ్బందితో కలిసి మాజీ సైనికులను కలిశారు. సమావేశంలో మాజీ సైనికులు, వీర నారీమణులు పాల్గొని తమ సమస్యలు, సమస్యల పరిష్కారంపై సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది. ఎవరికి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే మాకు తెలియజేయాలి. సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాలా సహాయం అందిస్తాం అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వీరబొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు





అధికారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. సంఘం గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు, చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, అధ్యక్షులు బొమ్మనేని తిరుపతి, ఉపాధ్యక్షులు ఆర్. వెంకట నాయుడు, కార్యదర్శి తెంటు సత్యారావు, సీనియర్ అడ్వైజర్ కెప్టెన్ పోలయ్య, కోశాధికారి ఆర్.సి. రావు, ఆర్గనైజర్ ఎస్. పురుషోత్తం, సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శి కే. జగన్నాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా మాజీ సైనికులు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే అవకాశం దొరకడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమ్మేళనాలను తరచుగా నిర్వహించాలని సంఘం నాయకులు కోరారు.

# స్వయం ఉపాధి వ్యాపారాభివృద్ధికి సోపానం

విజయనగరం ఎల్లో సింగం న్యూస్
విజయనగరం క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో లఘు ఉద్యోగ భారతి,విజయనగరం నిర్వ హించిన "స్వయం ఉపాధి, చిన్న వ్యాపార అవకాశాలు మరియు అభివృద్ధికి మార్గదర్శి కార్యక్రమం"లో పాల్గొన్న శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విజయనగరం జిల్లాలో వ్యాపార వృద్ధిని కలిగించ








డంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని, ఈ కార్యక్రమంలో వ్యాపార అవకాశాలపై అవగాహన పెంపుతో పాటు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు.

# నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్‌గా షేక్ సుభాన్

**- తెలుగుదేశం పార్టీ తన సేవలను గుర్తించిందని ఉద్ఘటన**
**- పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని వెల్లడి**

రంపచోడవరం సెప్టెంబర్ 9 (ఎల్లో సింగం ప్రతినిధి):
రాష్ట్ర నూరు భాష కార్పొరేషన్ కమిటీకి డైరెక్టర్ గా మారేడుమిల్లి కి చెందిన షేక్ సుభాన్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించామని యువ నాయకులు ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ తనను గుర్తించి అత్యున్నత బాధ్యత తనకు అప్పజెప్పినందుకు ప్రత్యేక



ధన్యవాదాలు అన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు అన్న మాటలను మరొకసారి గుర్తు చేసుకున్నారు... అలాగే అత్యంత అభిమానులు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ గారికి నా పదవి రావడానికి అన్ని విధాల కృషి చేసి నాకు ఈ పదవి ఇచ్చినందుకు వారికి మాట రానీయకుండా తెలుగుదేశం పార్టీకి అంటిపెట్టుకొని వాళ్ల వెనకాలే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మనస్ఫూర్తిగా మరొకసారి వాళ్లకు వయసులో చిన్నవాళ్ళైనా చెప్పింది చెప్పినట్టు ప్రతి కార్యకర్త మనస్తత్వం తెలుసుకొని వాళ్లకి ఏ పదవులు ఇవ్వాలో ఇచ్చి ఎవరికీ ఇబ్బంది లేకుండా ఈరోజు నియోజకవర్గంలో ప్రజలు కార్యకర్తలు దీవెనలు తీసుకుంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఇంకాఎవరికీ ఇబ్బంది లేకుండా ఈరోజు నియోజకవర్గంలో ప్రజలు కార్యకర్తలు దీవెనలు తీసుకుంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఇంకా ఆ భగవంతుడు ఆశీస్సులు శ్రీమతిశిరీష భాస్కర్ గారికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి వాళ్లకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు..

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in